RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 220 మంగళవారం, డిసెంబర్ 23 2025, పేజీలు - 8 వెల : 3/-




# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

## 1.40 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు



హైదరాబాద్ : తెలంగాణ యువతకు శుభవార్త చెబుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రానికి వస్తున్న కొత్త పెట్టుబడుల ద్వారా రాబోయే రోజుల్లో సుమారు 1.40 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఆయన వెల్లడించారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమిట్ ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు కుది రాయని, ఇవన్నీ కార్యరూపం దాల్చితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పరిశ్రమల స్థాపన విషయంలో ప్రతిపక్షాల విమర్శలపై మంత్రి ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో చేసుకున్న ఒప్పందాలన్నీ క్షేత్రస్థాయికి రాలేదని, కానీ తాము వాటిని రాజకీయం చేయలేదని గుర్తుచేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకుని, రాష్ట్ర అభివ ృద్ధికి సూచనలు ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం ప్రతిపక్ష నాయకులకు ఇష్టం లేనట్లుగా వారి మాటలు ఉన్నాయని శ్రీధర్ బాబు మండిపడ్డారు.హైదరాబాద్ నగరం ప్రస్తుతం పెట్టుబ డులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మంత్రి వివరించారు. కేవలం ఒక్క ఏడాది కాలంలోనే 75 గ్లోబల్ కేపబులిటీ సెంటర్లను తెలంగాణకు తీసుకువచ్చామని, ఇది దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. గతేడాది మొత్తం మీద రూ.3.40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలి గామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలు కూడా హైదరాబాద్ లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ ఒక పారిశ్రామిక కేంద్రంగా ఎదిగిందని, ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఇక్కడ ఏర్పాటయ్యాయని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అవసరమయ్యే వ్యాక్సిన్లలో మూడొంతులు మన హైదరాబాద్ నుంచే ఎగుమతి కావడం గర్వకారణమని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి అనుకూల వాతావరణం ఉందని, ప్రతి ఒప్ప ందాన్ని క్షేత్రస్థాయిలో పరిశ్రమగా మార్చేందుకు ప్రభుత్వం లేకుండా క ృషి చేస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలే

## మంత్రి ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్



పెద్దపల్లి జిల్లా, డిసెంబరు22 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్ నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు.(సోమవారం)పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందరరేగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌ను ఆదేశించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎవరైనా కావాలని రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో

# బీజేపీ క్లీన్ స్వీప్



గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 50 సీట్లలో 30 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు.మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎంజీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ ఎన్నికలు జరగడం రాజకీయ ప్రాధాన్యతను సతరించుకుంది. గోవాలో 2012 నుంచి బీజేపీ అధికారంలో ఉంది.బీజేపీ విక్టరీపై సీఎం స్పందనజిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ క ృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర?యాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ క ృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు.గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఈనెల 20న జరుగగా, 70.81 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 50 నియోజకవర్గాల్లో 226 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.

## బాబోయ్ చలిపులి పంజా



హైదరాబాద్ తెలుగు రాష్ట్రాల్లో చలిపులి చంపేస్తోంది. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. రాత్రి, ఉదయం వేళల్లోనే కాకుండా మధ్యాహ్నం పూట కూడా చలి వణికిస్తోంది. దీంతో ప్రజలు స్వెట్టర్లు, మఫ్లర్లు వాడుతూ చలి నుంచి రక్షణ పొందుతున్నారు. ఇప్పటికే కనిష్ట స్థాయిలో ఉష?గ్రతలు పడిపోగా.. రాబోయే నెలల్లో మరింతగా దిగజారే అవకాశముందని వాతావరణశాఖ చెబుతోంది. మార్చి వరకు చలి ఇలాగే కొనసాగే అవకాశముందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం పొగమంచు ఎక్కువగా ఉండటంతో ప్రయాణాలు చేసేవారు మరింతగా ఇబ్బందులకు గురవుతు న్నారు.తెలంగాణలో తీవ్రమైన చలితో ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారు. అత్యల్ప స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో రాష్ట్రంలోనే అతి తక్కువగా 5 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష?గ్రత రికార్డ్ అయింది.

## దూకుడు మీద సిట్ ఫోన్ ట్యాపింగ్


# కేసులో కీలక పరిణామం




హైదరాబాద్, డిసెంబర్ 22 : ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిట్ వేగాన్ని పెంచింది. దాంతో వరుసగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాపింగ్ రివ్యూ కమిటీలోని వారిని సిట్ మరోసారి విచారించింది. ఈ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో రివ్యూ కమిటీలో ఉన్న జీఏడీ సెక్రటరీ, సీఎస్‌లు, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను సిట్ మరోసారి విచారించింది. వారి ఇచ్చిన స్టేట్‌మెంట్లను సిట్ రికార్డు చేసింది. ముగ్గురు మాజీ ఐఏఎస్‌లతోపాటు మాజీ ఐపీఎస్ అధికారులను సిట్ సాక్షులుగా విచారించింది.మాజీ సీఎస్‌లు సోమేష్ కుమార్, శాంతి కుమారిలను విచారించింది. అలాగే సాధారణ పరిపాలన శాఖ మాజీ పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావుతోపాటు మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్‌ను కూడా విచారించింది. ఎస్ఐబీ ఓఎస్‌డీగా ప్రభాకర్ రావును నియమించడంపై ఐఏఎస్‌లకు సిట్ పలు ప్రశ్నలు సంధించింది. గత ప్రభుత్వంలో ఈ ముగ్గురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలతోపాటు మీడియా ప్రతినిధుల ఫోన్లను సైతం ప్రభాకర్ రావు ట్యాప్ చేసినట్లు తమ దర్యాప్తులో సిట్ గుర్తించింది. ప్రభాకర్ రావు ఇచ్చిన నెంబర్లను యథావిధిగా హోం శాఖకు ఈ మాజీ ఐపీఎస్ అధికారులు పంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనుబంధ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసేందుకు సిట్ ప్రయత్నాలు చేపట్టింది. మరోవైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఇప్పటికే ఉన్నతాధి కారులను సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఆదేశించిన విషయం విదితమే.రంగంలోకి సిద్ధిపేట సీపీ..మరోవైపు ఈ కేసులో మూడో రోజు ప్రభాకర్ రావు కస్టడీ విచారణ కొనసాగుతోంది. ఆయన్ని విచారించేందుకు సిట్‌లో సభ్యుడు అయిన సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ ఇప్పటికే జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావును సిద్ధిపేట సీపీ విచారించనున్నారు. గతంలో ఇదే కేసులో పలుమార్లు ప్రభాకర్ రావును విజయ్ కుమార్ విచారించిన విషయం విదితమే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందనే ఒక చర్చ సైతం సాగుతోంది.

# వెన్నుపోటుకు

## మారు పేరు సీఎం రేవంత్



హైదరాబాద్, డిసెంబర్ 22: సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డికి నీతి జాతి ఏమైనా ఉందా అని నిలదీశారు. కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు.కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు.రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుక్కున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.

## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో

# సీఎం రేవంత్‌కు తెలుసు



హైదరాబాద్, డిసెంబర్ 22: బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్కసంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు.అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ ద ృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## విధ్వంసం అనేది గ్రామీణ భారతానికి

# విపత్తు లాంటిది



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంజీఎ న్‌ఆర్‌ఈజీఏ) బలహీన పరుస్తూ మోదీ సర్కార్ తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌ప ర్సన్ సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకం విధ్వంసం అనేది సమష్టి నైతిక వైఫల్యమే అన్నారు. విధ్వంసం అనేది గ్రామీణ భారతంలో ఉన్న కోట్లాది మంది ప్రజలకు విపత్తుగా పరణమిస్తుం దన్నారు. అందరూ ఐక్యంగా నిలిచి ప్రతి ఒక్కరినీ రక్షించే హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. 'ది బుల్డోజర్ డిమెలిషన్ ఆఫ్ ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ' పేరుతో ఓ ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కేవలం సంక్షేమ పథకం కాదు. గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి భద్రత, గౌరవాన్ని కల్పించిన హక్కుల ఆధారిత చట్టం. ఎంజీఎన్?ఆర్‌ఈజీఏ అనేది మహాత్మా గాంధీకి ప్రజల సంక్షేమపై ఉన్న విజన్?ను ఆచరణలో పెట్టింది. ఇది రాజ్యాంగబద్ధమైన పని హక్కును అమలు చేసింది. ఈ పథకం నాశనం కావడం మన సమష్టి నైతిక వైఫల్యం. దీని ప్రభావం రానున్న సంవత్సరాల్లో కోట్లాది కార్మిక కుటుంబాలపై ఆర్థికంగా ప్రభావం పడుతుంది' అని సోనియా గాంధీ పేర్కొన్నారు.దేశంలో అనేక హక్కులు క్రమంగా బలహీనమవుతున్నాయని సోనియా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానం-2020 ద్వారా దాదాపు లక్ష ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. దీనివల్ల విద్య హక్కు తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని కూడా ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. 2022 అటవీ సంరక్షణ నిబంధనలతో గ్రామ సభ పాత్రను తొలగించారని అన్నారు. అటవీ భూముల మళ్లింపులో ప్రజల మాటకు విలువ లేకుండా చేశారని ఆరోపించారు. భూమి సేకరణ, పునరావాస చట్టాన్ని తీవ్రంగా బలహీనపరిచారని, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల ద్వారా కనీస మద్దతు ధర హక్కును రైతుల నుంచి దూరం చేయాలన్న ప్రయత్నం జరిగిందని ఆమె గుర్తుచేశారు.

# చెందిప్ప మరకత శివలింగానికి పూజలు చేసిన దర్శకుడు బోయపాటి శ్రీను




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివలింగానికి ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను సోమవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 1000 సంవత్సరాల ఆకుపచ్చ రంగుల శివలింగానికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. 11వ శతాబ్దంలో చాణుక్య రాజులు ఈ శివలింగాన్ని ప్రతిష్టించడం జరిగిందని, అయితే చందిప్ప గ్రామస్తులు ఆ శివలింగాన్ని భద్రంగా చూసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. పచ్చని పొలాల మధ్య శివాలయం ఉండడం వచ్చిన భక్తులకు ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. పూజల అనంతరం దేవాలయ దేవాలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి బోయపాటి శ్రీనుకు బోయపాటి శ్రీనుకు శివలింగం గల చిత్రపటాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు సాయి శివ, అర్చకులు ప్రమోద్ దేవాలయ కమిటీ జనరల్ సెక్రెటరీ జనార్ధన్, అన్నదాన సత్రం చైర్మన్ దర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

# కిష్టాపూర్ సర్కిల్ పరిధిలో సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** జిహెచ్ఎంసి కిష్టాపూర్ సర్కిల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. కిష్టాపూర్ లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రంగా ఉందని, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ కు వివరించారు. అదేవిధంగా కిష్టాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు గుంతలుగా మారి వాహనదారులకు ఇబ్బందిగా మారిందన్నారు. వీధి కుక్కలతో పలు కాలనీ ఇలా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వీధి కుక్కల వలన చాలామంది భయపడుతున్నారని అమాయక ప్రజలను వీధి కుక్కలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. వీటిపై తక్షణమే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కిష్టాపూర్ సర్కిల్ పరిధిలో నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు తుడుం గణేష్ ఉమా నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి, నాయకులు రఘు, అవతార్, పవన్ కుమార్, రాజ్ కుమార్, వరుణ్, విఠల్, కమల్, బాలరాజు పాల్గొన్నారు.

# ప్రజలు ఓట్లేసి గెలిపించారు - నిరంతరం అందుబాటులో ఉంటాం.

**- సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించారు.. వారికి నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం శాయశక్తుల కృషి చేస్తామని శేరిగూడ నూతన గ్రామ సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి గిరిరాజ్ గ్రామ సర్పంచ్ బొల్లారం నివేదిత ఉపసర్పంచ్ మాధవి, వార్డ్ మెంబర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తదనంతరం వారు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శేరి గూడెం గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 14వ తేదీన నిర్వహించారని ఓట్ల లెక్కింపు కూడా అదే రోజు జరిగిందని తెలిపారు. కాగా ఎన్నికలలో అవకతవకలు జరిగాయని, పోలింగ్ అధికారి రిగ్గింగ్ కు పాల్పడిందని ఓడిపోయిన అభ్యర్థులు ఎన్నికల ప్రధాన అధికారికి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు చేవెళ్ల లోని జిల్లా కోర్టు, హైకోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. కాగా ఎన్నికలలో పోలింగ్ నిర్వహించే అధికారులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నియమించడం జరగదని అధికారులే ఎన్నికల అధికారులను నియమిస్తారని ఆమె తన కు బంధువు అని తనకు అనుకూలంగా ఓట్లు వేసిందని ఓడిపోయిన గెలుపును జీరి?ంచుకోలేని ఓడిపోయిన అభ్యర్థులు తమపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ పత్రికలలో ఇష్టమైన విధంగా వార్తలు రాయించుకోవడం అభ్యంతరకరంగా ఉందని పేర్కొన్నారు. తాము ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తులను కామని, గతంలో తన భర్త ఉపసర్పంచ్ గా ప్రజలకు సేవ చేశాడని, ప్రస్తుతం తమ గ్రామం జనరల్ మహిళకు కేటాయించడంతో తాను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశానని ఆమె తెలిపారు. పత్రికల వారు కూడా నిజాలు వ్రాయాలని , పోలింగ్ అధికారిగా పాల్గొన్న వ్యక్తి తమకు బంధువు అనే నెపంతో ఆరోపణలు చేస్తూ నిందలు తనపై మోపుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వా దంతో తాను సర్పంచ్ గా గెలిచానని ఐదు సంవత్సరాలు ప్రజల కు సేవ చేస్తానని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు తన గెలు పును జీరి?ంచుకోలేక తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తు న్నారని ఆరోపణలు అవాస్తమని ఆమె ఖండించారు. వారు కోర్టు ను ఆశ్రయించినందున కోర్టు ఆదేశాల మేరకు తాను వ్యవ హరిస్తానని స్పష్టం చేశారు. పోలింగ్ అధికారిగా పాల్గొన్న వ్యక్తి



అభ్యర్థులు ఆరోపించడం అవాస్తవమని అన్నారు. పోలింగ్ రోజున ఎన్నికలు నిర్వహించే సమయంలో పోలింగ్ అధికారి సిబ్బందితో పాటు ఏజెంట్లు కూడా ఉంటారని ఒకవేళ రిగ్గింగ్ జరిగితే ఏజెంట్లు అభ్యంతరం ఎందుకు చెప్పలేదని ఆమె ప్రశ్నించారు. పోలింగ్ అధికారిగా వచ్చిన అధికారి తమకు బంధువు కాబట్టి తమ గెలుపుకు ఆమెని కారణమని తమ గదిలో ఏడవ వార్డు ఎనిమిదో వార్డు మెంబర్లు వారి మద్దతుదారులు గెలిచారని ఆమె స్పష్టం చేశారు. గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా చేయడంతో పాటు ఇరిగేషన్ శాఖకు చెందిన భూమి, లావుని పట్టాలు కూడా వారు కబ్జా చేశారని వారి కబ్జా వివరాలు కూడా త్వరలో అధికారులకు ఫిర్యాదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతానని స్పష్టం చేశా

# జాతీయ సమైక్యత శిబిరానికి తారా విద్యార్థిని



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాకేంద్ర ప్రభుత్వ యువజన వ్యపహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారముతో హైదరాబాద్ ఎన్ఎస్ఎస్ రీజినల్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగుతున్న జాతీయ సమైక్యత శిబిరానికి తమ కళాశాలకు చెందిన స్త్రీచరనీ బి.ఎస్సి. తృతీయ ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రియల మంత్రిత్వ శాఖ సహకారంతో హైదరాబాదులోని ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 28 వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఎం.ఎల్.ఆర్. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి తమ కళాశాలకు చెందిన శ్రీచరని, బి.ఎస్సి. తృతీయ ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపినారు. ఈ జాతీయ సమైక్యత శిబిరంలో దేశములోని వివిధ రాష్ట్రాల నుండి 200 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటారని, అందులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పాల్గొనే ఆరు మంది వాలంటీర్లలో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ఉండడం కళాశాలకు గర్వకారణమని తెలిపినారు. తమ కళాశాల విద్యార్థిని ఎంపిక చేయడం పట్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ సార్ గారికి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ చెల్లమల్ల వెంకటేశ్వర్లు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ జాతీయ సమైక్యత శిబిరములో తెలంగాణ రాష్ట్రము తరపున తమ కళాశాల విద్యార్థిని ప్రాతినిథ్యం వహించడమే కాకుండా తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను వ్యాప్తము చేయడానికి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపినారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థినిని ఎంపిక కావడం పట్ల ఎన్ఎస్-ఎస్ అధికారులు, అధ్యాపక బృందము హర్షం వ్యక్తం చేసినారు.

# జనం కోసం పని చేసే జర్నలిస్టులకు సమస్యలు

**౨- ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..**

**౨ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ )**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు...**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభ జరిగి ఎన్నికైన నూతన కమిటి ఆధ్వర్యంలో సోమ వారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలిసారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి ప్రసాద్ జిల్లా కమిటి ని వారికి పరిచయం చేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పబ్బ మల్లేష్ గౌడ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అదనపు కలెక్టర్ స్పందించారు. అన్ని రకాల సహాయ సహకారం అందింస్తామన్నారు. దీరి కాలంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోతామన్నారు. అనంతరం జిల్లా కమిటి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కృషి చేస్తుందని ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్స్, విద్య, ఆరోగ్య భద్రత, రిటైడ్ ఫెంక్షన్ వంటి కనీస సౌకర్యా లు కల్పన కోసం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని అందుకు జర్నలిస్టులు అంతా కలిసి రావాలని జిల్లా కార్యదర్శి బాణావత్ రవి నాయక్ అన్నారు. మహిళా జర్నలిస్టులు రక్షణ సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం అందుకు తగిన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మడి రోజారాణి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సబ్బ రాజేందర్, బాలు, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు నరేందర్, సహాయ కార్యదర్శులు సింగం రాజు, సత్యనారయణ, సభ్యులు పాండు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, రజనీకాంత్, మహేందర్, శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

# ఏం పి ఈటల రాజేందర్ ని కలిసిన జె ఏ సి బృందం :



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ డంపింగ్ యార్డు పై ఎంపి ఈటెల రాజేందర్ ను కలిసిన జె ఏ సి (యాంటీ జవహర్ నాగర్ డంపింగ్ యార్డ్). నాగ్ ఎన్ జి టి ఆదేశాలకు వ్యతిరేకంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న చెత్త యాజమాన్య ప్రక్రియ ను జె ఏ సి, ఎం పి ఈటెల రాజేందర్ కి వివరించడం జరిగింది. ఇప్పటి వరకు ఎన్ జి టి ఇచ్చిన ఆర్డర్ కాపీ లను ను ఈటెల కి అందించి, క్షేత్ర స్థాయి లో వాటి ఉల్లంఘన ఎలా జరిగింది అన్న విషయాన్నీ వారికి వివరించడం జరిగింది. ఎన్ జి టి ఆదేశాల ధిక్కరణ అంశాన్ని మన ఎంపీ 1) రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి, 2) కేంద్ర పర్యావరణ శాఖా మంత్రి దృష్టికి, 3) కేంద్ర న్యాయ శాఖా మంత్రి దృష్టికి, 4) ఎన్ జి టి న్యాయ మూర్తుల దృష్టికి, అవసరమైతే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే త్వరలోనే ఈటల రాజేంద్రన్న పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దాం అని జెఏసీ తో తెలియజేశారు. ఈ కార్యక్రమం లోడా,, బి.శంకర్ నారాయణన్ కేతిపల్లి పద్మా చారి ఏనుగు సంజీవ రెడ్డి మారం సమ్మి రెడ్డి రంగుల శంకర్

## ఘనంగా జరిగిన వాణి కాన్వెంట్ హై స్కూల్.





**వస్తావా తెలంగాణ డైలీ న్యూస్ 23/.**కంటోన్మెంట్. న్యూ బోయినపల్లి లోని వాణి కాన్వెంట్ హై స్కూల్. లిటిల్ లిల్లీ హై స్కూల్ వార్షికోత్సవం హరిహర కళ భవన్ లో ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు. డ్యాన్స్. వివిధ ఆట పాటలతో ఊర్రుతాలుగించారు. అనంతరం పాఠశాల కరా స్పడెంట్ శ్రీనివాస్ జంపన ప్రతాప్. ముప్పిడి మధుకర్లను శాలువాతో సత్కారించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

## సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్యాట సరిత మహేష్



/ తెలంగాణ రాష్ట్రంలో మూడు విడుదలగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డు మెబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు ఈ సందరరేగా మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో సర్పంచ్ గా విజయం సాధించిన ప్యాట సరిత మహేష్ ను సోమవారం గ్రామపంచాయతీ వద్ద డిప్యూటీ ఎమ్మార్వో స్వప్న ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఉప సర్పంచ్ వజ్జ పెంటయ్య తోపాటు వార్డు మెంబర్లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందరరేగా డిప్యూటీ ఎమ్మార్వో స్వప్న మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ పంచాయతీ పాలకవర్గం నేటి నుండి తమ బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్యాట సరిత మహేష్ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినందుకు గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన శివగౌని పెంట గౌడ్





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
తెలంగాణ రాష్ట్రంలో మూడు విడుతల వారిగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డు మెబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు ఈ సందరరేగా మెదక్ జిల్లా మనోహరబాద్ మండల పరిధిలోని లింగారెడ్డిపేట్ గ్రామంలో సర్పంచ్ గా విజయం సాధించిన శివగౌని పెంట గౌడ్ ను సోమవారం గ్రామపంచాయతీ వద్ద అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఉప సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ పంచాయతీ పాలకవర్గం నేటి నుండి తమ బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహిస్తారని తెలిపారు. సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాను అని ఎల్లవేళలా ప్రజాసేవకే కృషి చేస్తానని శివ గౌని పెంట గౌడ్ అన్నారు, సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినందుకు గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కీసర లో నూతనంగా అంబేద్కర్ సంఘం ఎన్నిక.

**- మండల అధ్యక్షులుగా కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి గా మంచాల సంజీవ.**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర లో మండల అంబెద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నుకోబంది. ఆదివారం కీసర మలన్న ఆలయం వద్ద అంబెద్కర్ సంఘం సీనియర్ నాయకుల అధ్యక్షన మండల అంబేద్కర్ సమావేశం జరిగింది. మండల అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయాలని సభ్యుల తీర్మానం చేయగా మండల అధ్యక్షులుగా కర్రె గణేష్ (కీసర), ప్రధాన కార్యదర్శిగా మంచాల సంజీవ (నర్సంపల్లి) లను ఎన్నుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని భారత రాజ్యాంగ నిర్మాత బాబసాహెబ్ డా.అంబెద్కర్ ఆశయాలను అనుగుణంగా మండల కమిటీ పనిచేస్తుందని తెలియజేశారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడుగా బాధ్యతలను మండల అంబెద్కర్ సంఘం నేతలు నూతన అధ్యక్షుడు కర్రె గణేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. కమిటీ సమావేశం అనంతరం సభ్యులు కీసర అంబేద్కర్ విగ్రహానికి పూల మాల సమర్పించి జై భీం నినాదాలు చేశారు.

నూతన కమిటీ గా.
మండల అధ్యక్షుడు:
కర్రె గణేష్
ప్రధాన కార్యదర్శి :
మంచాల సంజీవ
ఉపాధ్యక్షులుగా:
పులిపాక తిరుపతి
బత్తుల ఆంజనేయులు
బొల్లి మహేష్
కోశాధికారిగా :
రొండ్ల మహేష్
సంయుక్త కార్యదర్శిలుగా:
సుమన్ బన్నీ
తాళ్ళ కిరణ్
కుర్రి పరమేష్
గంగి ఆంజనేయులు
మంచాల మహేష్
ముఖ్య సలహాదారులు
మంగళపురి వెంకటేష్
రాగుల రమేష్ ముదిరాజ్
చినింగని ఆనంద్ రావు
రొండ్ల కృష?
మంచాల రాజలింగం
దాయరా బాల్ నర్సింహ

కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు, వివిధ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాటర్ బిల్లులు మాఫీ చేయండి బీజేపీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం.

**- వాటర్ బిల్లులు మాఫీ చేయండి**
**బీజేపీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం**
**- బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్**






**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం జి హెచ్ ఎం సి బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సైనికపురిలోని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి కార్యాలయం ప్రజావాణి లో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలో నల్ల బిల్లులు మాఫీ చేయుటకు అలాగే "జీరో బిల్ "పథకం అమలు చేయాలని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి జనరల్ మేనేజర్ శ్రీమతి పరిమళ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి వారు డిసెంబర్ 2020 నుండి అమలు చేస్తున్న ఉచిత తాగునీటి పథకం ప్రకారం గృహ వినియోగదారులకు నెలకు 20 కిలోలీటర్లు (20 కె ఎల్) వరకు ఉచిత నీటి సరఫరా కల్పిస్తూ, వారికి జీరో వాటర్ బిల్లులు జారీ చేస్తున్నారని తెలిపారు. ఈ విధంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అమలు చేస్తున్న ఈ ఉచిత నీటి సరఫరా పథకం, రూపాయి కనెక్షన్ వంటి ప్రజాహిత విధానాలు నాగారం మున్సిపాలిటీ పరిధిలో కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి రాకముందు వరకు నాగారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలపై విధించబడిన పాత బకాయిలు, నల్ల బిల్లు లు ప్రజలకు తీవ్ర ఆర్థిక భారంగా మారినందున, ఆ బకాయి బిల్లులను వెంటనే మాఫీ చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మునిగంటి సురేష్, మల్కాజ్‌గిరి కార్పొరేటర్ పూరపల్లి శ్రవణ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజి రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తరుగోప్పల బలరాం, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, ఎలసాని నాగరాజు యాదవ్, జమ్మల సహదేవ్ గౌడ్, మాధవరావు, శైలజ, సుర్వి రాజు గౌడ్ , కృష? వారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీనియర్ సిటిజన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

**- ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి**




**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్‌ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కణ అదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందరరేగా పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ తో అనేక అంశాలపై మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ కు చేపట్టాల్సిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. వారికి అన్ని రకాల సమస్యలను సకాలంలోనే పరిష్కారం చేయనున్నట్టుగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్ ,షేర్ నరసింహ రెడ్డి ,నారాయణ గౌడ్,పాపి రెడ్డి ,మోరే అంజి రెడ్డి ,మందుముల అంజి రెడ్డి,వీరేశం గుప్తా,లింగా రెడ్డి, సి హెచ్. పురుషోత్తం రెడ్డి ,వెంకటేశం,పి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# నగరవరం లో దయరాకుంట కు ఒక చరిత్ర

**- నేడు కనుమరుగయ్యే దుస్థితి**

**- టిఆర్పి నాయకులు గంద్ర కమలాకర్**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగవరం గ్రామ చరిత్రను మాట్లాడుకుంటే, దయరాకుంట చెరువు పేరు చెప్పకుండా ముందుకు వెళ్లడం సాధ్యం కాదు. తాతల కాలం నుండి నాగవరం ప్రజల జీవనాధారంగా నిలిచిన ఈ చెరువు ఒకప్పుడు తాగునీరు, సాగునీరు అందించి గ్రామాన్ని పోషించింది. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా నీరు అందించిన ఈ చెరువు, మహిళల చేత పూజలు అందుకున్న పవిత్ర స్థలం. రైతులు వ్యవసాయం చేసి పంటలు పండించుకొని అన్నం పెట్టిన జీవనదాతగా నిలిచింది. కాలక్రమేణా నాగవరం గ్రామం మున్సిపాలిటీగా అభివ ృద్ధి చెందింది. వివిధ గ్రామాలు, పట్టణాలు, జిల్లాల నుండి ప్రజలు వచ్చి ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరుచుకున్నారు. కానీ ఈ అభివ ృద్ధి దశలో దయరాకుంట చెరువు సంరక్షణకు నోచుకోలేదు. ఒకప్పుడు దాదాపు 7 ఎకరాల విస్తీర?ంలో విస్తరించి ఉన్న చెరువు, నేడు కేవలం 3 నుండి 4 ఎకరాలకు మాత్రమే పరిమితమైంది. మిగిలిన విస్తీర?ం అక్రమ కబ్జాల వల్ల కనుమరుగైంది. ప్రస్తుతం దయరాకుంట చెరువు స్థితి మరింత దయనీయంగా మారింది. శుద్ధి చేయని మురికి నీరు చెరువులో చేరడం వల్ల అది మంచి నీటి వనరుగా కాకుండా మురికి నీటి చెరువుగా మారింది. చెరువు చుట్టూ నివాసాలు పెరగడంతో దోమలు, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. నాగవరం నడి బొడ్డున ఉన్న ఈ చెరువు ప్రజలకు ఆహ్లాదం ఇవ్వాల్సిన చోట, భయాందోళనలకు కారణంగా మారింది. ఈ పరిస్థితిపై గత మూడు నుండి నాలుగు సంవత్సరాలుగా మున్సిపాలిటీకి పలు మార్లు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియా ద్వారా ప్రజల ద ృష్టికి తీసుకువచ్చారు. చెరువు కబ్జాలపై నిరంతరంగా ప్రశ్నలు లేవనెత్తినా, పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించలేదు. ఇటీవల మున్సిపాలిటీ అధికారులు దయరాకుంట చెరువు సుందరీకరణకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ప్రకటించారు. కానీ ఆ ప్రకటనకు ఆరు నెలలు గడిచినా, పనులు ప్రారంభం కాకపోవడం ప్రజల్లో అనుమానాలు, అసంత ృప్తిని పెంచుతోంది. దయరాకుంట చెరువు కేవలం ఒక నీటి వనరు మాత్రమే కాదు. అది నాగవరం సంస్క ృతి, సంప్రదాయం, పర్యావరణం, భవిష్యత్తు తరాల హక్కు. ఈ చెరువును పునరుద్ధరించి మంచి నీటి చెరువుగా తీర్చిదిద్దడం, బతుకమ్మ సంబరాలకు అనువైన పవిత్ర స్థలంగా అభివ ృద్ధి చేయడం, మినీ ట్యాంక్ బండ్ తరహాలో ప్రజలకు ఆహ్లాదం ఇచ్చేలా మార్చడం అత్యవసరం. దయరాకుంట చెరువు పునరుద్ధరణ ఒక అభిలాష కాదు %--% అది నాగవరం ప్రజల హక్కు. ఈ చెరువు తిరిగి జీవం పోసుకునే వరకు ప్రజల ప్రశ్నలు, ప్రజా పోరాటాలు ఆగకూడదు. అభివ ృద్ధి అంటే కబ్జా కాదు %--% సంరక్షణ అనే భావనను పాలకులు గుర్తించాల్సిన సమయం వచ్చింది. అని ప్రజలు, కొంతమంది నాయకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశంశలు అందుకున్నా అన్నంతసాగర్ గ్రామం

**- ప్రమాణ స్వీకార కార్యక్రమం.లో ఏకగ్రీవం తో సర్పంచ్ క్యాసారం కుమార్**

**- ఉప సర్పంచ్ దండు కనకయ్య**



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం అనంత సాగర్ లో సర్పంచ్ పదవి కి పోటీ లేకుండా సమరస్యతతో, సమన్యాయం తో, గ్రామ అభివ ృద్దె ద్యేయంగా సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆదర్శంగా నిలిచారు. నేటి తరం లో సర్పంచ్ పదవి కి పోటీ పడి, లక్షలలో డబ్బులు వ ృధా చేసుకొనే ఈ రోజులో, మద్యం ఎరులైపారే ఈ సమయం లో పెద్దలు,యువకులు,మహిళలు పార్టీలకు అతీతంగా అభివ ృద్ధి కి ఆలోచించి క్యాసరం కుమార్ ను సర్పించ మరియు ఉప సర్పంచ్ గా దండు కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇంతకు ముందు మొదటి సర్పంచ్ దండు లావణ్య మల్లేష్ ను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇలా సర్పంచ్ మరియు వర్డ్ కమిటీ నీ ఏకగ్రీవం చేసుకోవడం చుట్టూ ఇరువైపుల ఉన్నా పలు గ్రామాలు,మండలాలు అనంత సాగర్ గ్రామాన్ని ప్రశంసించారు.

# సింగూర్ గ్రామంలో నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ సింగూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ అభ్యర్థి నంది కంటి శ్రీనివాస్ నూతన పాలకవర్గం స్వీకరోత్సవానికి ఉప సర్పంచ్ ఎర్ర శేఖర్ అభ్యర్థిగా సింగూర్ గ్రామ ప్రజల ఆశీస్సు లతో ఆశీస్సులతో విజయకేతనం ఎగరేసింది గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా పాదాభివందనాలు చేసుకుంటూ వాడు మెంబర్లకు ఉప సర్పంచ్ ఎర్ర శేఖర్ కుమారు మన్య జ్యోతి రాజశేఖర్ జోష్ భాస్కర్ బేతయ్య. ముజీబ్ ఆరిఫ్ అందరి ఆశీస్సులతో అంతేకాకుండా గ్రామ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి ఈరోజు నన్ను గెలిపించడం జరిగింది కావున సింగూరు గ్రామానికి ప్రజలు రుణపడి సదా మీ సేవలో క ృతజ్ఞతుడినన్ని ఎన్నుకోవడం జరిగింది రుణపడి ఉంటా మీ కష్టసుఖాలను కూడా నేను భాగంగా ఉంటానని తెలిపారు తమ యొక్క విజ్ఞప్తి చేసుకుంటూ మీ అందరికీ పాదాభివందనాలు చేసుకుంటే కోరుకుంటున్నాను గ్రామ ప్రజలు పెద్దలు యువ కులు శాల్వలతో పువ్వుల దండలతో సన్మానం తెలియజేశారు

# ప్రజలు ఓట్లేసి గెలిపించారు -అభివృద్ధి చేసి చూపిస్తాం

**- సర్పంచ్ పామేనా అంజమ్మ**

**- నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాం.. ఉప సర్పంచ్ మౌలానా**









**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 22**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని తాడు దాన్ పల్లి గ్రామంలో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించారు.. వారికి నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం శాయశక్తుల క ృషి చేస్తామని తాడు దాన్ పల్లి నూతన గ్రామ సర్పంచ్ పామేనా అంజమ్మ ఉప సర్పంచ్ మౌలానా తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఎంపీ ఓ సువర? గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ , వార్డ్ మెంబర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తదనంతరం వారు బాధ్యతలు స్వీకరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పబ్బుల్లో ఆగని డ్రగ్స్ గబ్బు! - మత్తు ముఠాల చేతిలో పావులుగా డీజేలు



**: హైదరాబాద్?** నగరంలోని పలు పబ్బులు అసాంఘిక కార్యక్రమాలకు వేదికలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న పబ్బులపై కొరడా ఝుళిపించేందుకు మూడు కమిషనరేట్ల పరిధిలోని పోలీసులు సిద్ధమవుతున్నారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ఈగిల్, హెచ్‌న్యూ, టాస్క్‌ఫోర్స్, ఎస్‌వోటీ విభాగాలు వాటిపై ద ృష్టి పెట్టాయి. గోవా, ముంబయి, బెంగళూరు ప్రాంతాల్లో ఉండే నైజీరియన్లు నగరానికి డ్రగ్స్ పంపించనున్నట్లుగా పోలీసులకు సమాచారం అందుతోంది. మత్తుపదార్థాలను విక్రయిస్తూ, వినియోగిస్తూ పట్టుబడ్డ నిందితులు, వారికి పరిచయం ఉన్న స్మగ్లర్లపై పోలీసులు నిఘా పెడుతున్నారు. ఈ క్రమంలోనే తనిఖీల కోసం హెచ్‌న్యూ డ్రగ్స్ పరీక్షల కిట్లను కొనుగోలు చేస్తోంది. తద్వారా మత్తుదందాల ఆగడాలకు చెక్? పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

యువతను ఆకర్షించేందుకు : వినోదం ముసుగులో యువతను ఆకర్షించేందుకు కొన్ని పబ్బులు మత్తుపదార్థాల(డ్రగ్స్? కల్చర్) సంస్క ృతిని ప్రోత్సహిస్తున్నాయి. కేవలం డ్రగ్స్ తీసుకోవడానికే కొంతమంది పబ్బులకు వెళ్తున్నట్లుగా తెలుస్తుంది. కొందరు నైజీరియన్లు ఏజెంట్ల ద్వారా పబ్బుల దగ్గరే మత్తుపదార్థాలను విక్రయిస్తున్నారు. ఈ ఏడాది మాల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసు దర్యాప్తులో 3 పబ్బుల పాత్ర బయటపడింది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఈ పబ్బులకు నిందితులు తరచూ వెళ్లి మత్తుపదార్థాలను తీసుకున్నట్లు తేలింది. డ్రంకెన్ డ్రైవ్ తరహాలో కొత్త ఏడాదిలో డ్రగ్స్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రత్యేక కిట్లు సిద్ధం చేశారు.

పావులుగా డీజేలు : మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంలో డీజే(డిస్క్ జాకీ)లు పావులుగా మారుతున్నట్లుగా పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వస్తోంది. నగరంలో అధికారికంగా, అనధికారికంగా సుమారు 100కుపైగా పబ్బులు ఉన్నాయి. వినియోగదారుల్ని ఆకర్షించేందుకు పబ్బుల నిర్వాహకులు వీకెండ్స్?లో ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించి గోవా, బెంగళూరు, ముంబయి, దిల్లీ నగరాల్లో ఉండే డీజేలను నగరానికి తీసుకొస్తారు. ఇక్కడి వారు ఇతర నగరాలకు వెళ్తుంటారు. మరికొంతమంది సొంతంగా సంగీత ఈవెంట్లను నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే వారికి డ్రగ్స్ సరఫరా గ్యాంగ్?లు, నైజీరియన్లతో సంబంధాలు ఏర్పడుతున్నాయి. తొలుత ఆనందం కోసం మత్తుపదార్థాలను తీసుకుంటున్నారు. క్రమంగా వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్? సరఫరాదారులకు కేంద్రంగా పబ్బులు : హైదరాబాద్? నగరంలోని కొన్ని పబ్బులు డ్రగ్స్ సరఫరాదారులు, వినియోగదారులకు కేంద్రంగా మారుతున్నాయి. మద్యం సేవించిన మత్తులో సంగీతాన్ని ఆస్వాదించేందుకు ఏర్పాటు చేస్తున్న పబ్బులు, డ్రగ్స్? దందాకు కేంద్ర బిందువుగా తయారయ్యాయి. కొంతకాలంగా మత్తు పదార్థాల వినియోగదారులు, డ్రగ్ పెడ్లర్లు తరచూ పబ్బుల్లో చిక్కుతున్నారు. పబ్బులను కేంద్రంగా చేసుకోని అమ్మకాలు జరుగుతుండటమనేది వివాదాస్పదమవుతోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోలీసులు పబ్బుల కార్యకలాపాలపై ద ృష్టిసారించారు. న్యూ ఇయర్? వేడుకలకు పోలీసుల నిబంధనలు ఇవే : నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు సంబంధించి క్లబ్?లు, బార్?లు, హోటళ్లకు నగర సీపీ సజ్జనార్? కీలక మార్గదర్శకాలు చేశారు. డిసెంబర్? 31వ తేదీ రాత్రి, జనవరి 1 హ్యాపీ న్యూ ఇయర్ వేడుకల నిర్వహణకు స్టార్? హోటళ్లు, క్లబ్స్, బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్‌ల నిర్వాహకులు 15 రోజుల ముందుగానే తమకు దరఖాస్తు చేసుకుని తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. ఈ సందర్భంగా పబ్?లు, బార్?ల నిర్వాహకులకు పలు నిబంధనలు విధించారు.

పబ్‌లు, బార్లలో మైనర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదు
మత్తుపదార్థాలు(డ్రగ్స్?) విక్రయించినా, వాడినా కేసులు తప్పవు
సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.
గెస్ట్?ల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు తగినంత సిబ్బంది ఉండాలి.
వేడుకల్లో అశ్లీల డ్యాన్సులు, అసభ్యత ఉండొద్దు
కెపాసిటీకి మించి పాస్‌లు/టికెట్లు/కూపన్లు ఇవ్వొద్దు.
బహిరంగ ప్రదేశాల్లో లౌడ్‌స్పీకర్లు, డీజేలను రాత్రి 10 గంటలకు నిలిపివేయాలి.
పార్టీల్లో బాణసంచా పేల్చేందుకు అనుమతి లేదు.
వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలి.

# రాయవరం భారీ జనసమూహం లో నూతన సర్పంచ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం.

**- పాలకుడిగా కాదు. సేవకుడిగా మీ కోసం**

**.రమేష్ గౌడ్ సర్పంచ్... నవీన్ ఉప సర్పంచ్.**



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా కుకునూర్పల్లి మండలం రాయవరం గ్రామంలో నూతన పంచాయతీ కార్యవర్గం ప్రత్యేక అధికారి మాధవి,పంచాయతీ సెక్రెటరీ సంతోష్ లచే ప్రమాణ స్వీకారం చేసి, పంచాయతీ సెక్రెటరీ నుండి పాలనా అధికారాలు ప్రస్తుత ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వర్డ్ సభ్యులు స్వీకరించారు. అనంతరం భారీ ఎత్తున గ్రామ ప్రజల సమక్షం లో సన్మాన కార్యక్రమం జరిగింది. సర్పంచ్ బూడిద రమేష్ గౌడ్ మాట్లాడుతూ .. నన్నూ గెలిపించినా గ్రామ ప్రజలకు, సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కల దేవి శ్రీశైలం, మాజీ సర్పంచ్ గణపురం గణేష్, తాజా మాజీ సర్పంచ్ కుక్కల పావని కనకరాజు మద్దతు తో, గ్రామ యువకుల అండ, ప్రజల ఆశీశులతో సర్పంచ్ గా గెలిపించినందుకు అందరికీ పేరుపేరునా హ ృదయపూర్వక ధన్యవాదాలు. గ్రామ అభివ ృద్ధి కి కట్టుబడి, రాయవరం ప్రజలకు పాలకుడిగా కాకుండా, ఒక సేవకుడిగా పనిచేస్తానని,పక్షపాతం,రాగద్వేషాలు లేకుండా, నిష్పక్షపాతంగా , సామాన్యయంగా పరిపాలన సాగించి, గ్రామ అభివ ృద్ధి కి పనిచేస్తానని తెలిపారు. ఉప సర్పంచ్ గా దబ్బెట నవీన్, మరియు రెండవ వర్డ్ సభ్యులు ఏడబట్ల రాజు, మూడవ వర్డ్ సభ్యులు గుల్లపల్లి శంకర్, నలుగవ సభ్యులు కుక్కల లక్ష్మీ మహేందర్ , ఐదవ వర్డ్ సభ్యులు కూర్మ ప్రవీణ్, ఆరవ సభ్యులు మంజుల నర్సింలు, ఏడవ సభ్యులు దబ్బెటనవీన్, ఎనిమిదవ సభ్యులు చామంతి రాజు లుగా కార్యవర్గం ఏర్పాటు జరిగింది.

# నిబద్ధతతో పని చేస్తాం















- కొత్త సర్పంచుల ప్రతిజ్ఞ.
గ్రామాల్లో కొలువురదిరిన కొత్త పాలకవర్గాలు.








**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** స్థానిక సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన పాలకవర్గాల బాధ్యతల స్వీకరణ పూర్తయింది. మనోహరాబాద్ మండలం లోని గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు పాలకవర్గం సభ్యులు ముందుగా ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. మండలం లోని సర్పంచ్ ల వివరాలు పర్కిబండ -మోతిబాయి లక్ష్మణ్ సింగ్, గౌతోజిగూడ -నాగరాజు, పాలాట -నీలం సాయికుమార్ గౌడ్, మనోహరాబాద్- అనూషభాస్కర్ యాదవ్, జీడిపల్లి- క ృష?ముదిరాజ్, కుచారం- చిత్రరఘు, కాళ్లకల్- నవ్యనాగరాజు గౌడ్, ముప్పిరెడ్డిపల్లి -రాజనర్సింహా, దండుపల్లి -నాగరాజు, కొనాయిపల్లి- మన్నే కళ్యాణ్ దాస్, చెట్ల గౌరారం -దివ్య శ్రీహరి గౌడ్, కొండాపూర్ -నూకల రాము యాదవ్, రంగాయిపల్లి- భాగ్యలక్ష్మియాదగిరి యాదవ్, వెంకటాపూర్(అగ్రహారం) -వెంకటేష్, రామాయిపల్లి -జక్కుల సత్యనారాయణ, పోతారం -వినోద మహేందర్ లు సర్పంచ్ లు గా ఆయా గ్రామాల పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకరణ చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా గెలిచిన వారిచే ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణం చేయించారు. సోమవారం తో సర్పంచ్ ల పాలకవర్గం పాలన అధికారికంగా ప్రారంభం అయింది.

# వీఎంఆర్డీఏలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి రద్దు టెన్షన్ టెన్షన్



**విశాఖపట్నం, డిసెంబర్ 22:** వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. ఈరోజు (సోమవారం) చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీలో జాయినింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆ పార్టీ దరఖాస్తు చేసుకుంది. ఇందు కోసం వీఎంఆర్డీఏ అధికారులు కళ్లు మూసుకుని మరీ వైసీపీకి అనుమతి ఇచ్చారు. ఎరీనాలో వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించుకు నేందుకు వారి నుంచి వీఎంఆర్డీఏ రూ.71,300 ఫీజు కూడా కట్టించుకుంది. అయితే చిల్డ్రన్స్ ఎరినాలో పార్టీ కార్యక్రమం నిర్వహించడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వీఎంఆర్డీ అధికారులు నాలుక కరుచుకున్న పరిస్థితి.వెంటనే తమ తప్పును తెలుసుకున్న అధికారులు.. చివరి నిమిషంలో అనుమతి లేదని వైసీపీకి తేల్చిచెప్పింది. అంతేకాకుండా ఎవరినీ కూడా లోపలికి రానివ్వకుండా వీఎంఆర్డీఏ సిబ్బంది అడ్డుకుంది. అయితే అప్పటికే వైసీపీ పార్టీ నేతలు, శ్రేణులు వీఎంఆర్డీఏ వద్దకు చేరుకున్నారు. లోపలికి అనుమతించకపోవడంతో గేటు ముందే ఉండిపోయారు. నిన్నటి నుంచి చిల్డ్రన్స్ థియేటర్లో, బయట వైసీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు కడుతున్నప్పుడు అధికారులు కళ్లు మూసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి.అయితే తమ దగ్గర రూ.71,300 ఫీజులు తీసుకొని.. ఇప్పుడు అనుమతి లేదనడం ఎంత వరకు న్యాయం అంటూ వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీఎంఆర్డీఏ గేటు వద్ద భారీగా వైసీపీ శ్రేణులు చేరుకున్నారు. దీంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాలి



**పశ్చిమగోదావరి, డిసెంబర్ 22:** భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. (సోమవారం) ఉండి బైపాస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర? చుతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ్ళు వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.కాగా.. భీమవరంలో అటల్ – మోదీ సుపరిపాలన బైక్ ర్యాలీ నిర్వహించారు. విస్సాకొడేరు వంతెన వద్ద నుండి ఉండి బైపాస్ రోడ్డు వరకూ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్?రాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డికి నోటీసులు



**అమరావతి, డిసెంబర్ 22:** ఐపీఎస్ ఆఫీసర్ అమ్మిరెడ్డికి రాష్ట్ర శాసన మండలి సోమవారం నోటిసులు పంపింది(. ఆయన.. గుంటూరు అర్బన్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కించపరిచేలా ట్వీట్ చేశారనే కారణంతో ఈ నోటీసులు ఇస్తున్నట్టు స్పష్టం చేసింది.శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ( మంగళవారం మధ్యాహ్నం సమావేశం కానుంది. అదే సమావేశంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డి హాజరు కావాలని నోటీసులో పేర్కొంది ప్రివిలేజేస్ కమిటీ.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిటిషన్ మీద సానుకూలంగా స్పందించిన ఢిల్లీ హైకోర్టు



**ఢిల్లీ, డిసెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. తన వ్యక్తిగత హక్కులు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మీద ఇవాళ విచారణ జరిగింది. తన అనుమతి లేకుండా తన పేరు, చిత్రం, గొంతు, ఇంకా వ్యక్తిత్వానికి సంబంధించిన అంశాలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా నిరోధించాలని పవన్ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది జె. సాయి దీపక్ వాదనలు వినిపించారు.సోషల్ మీడియా వేదికలు, ఈ–కామర్స్ సైట్లు, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో తన ప్రతిష్టను దిగజార్చేలా లేదా తన అనుమతి లేకుండా తన ఇమేజ్‌ను వాడుకుంటున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక కీలక రాజ్యాంగ పదవిలో ఉన్నందున, తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లడం వల్ల తన ప్రజా జీవితంపై ప్రభావం పడుతుందని పవన్ కళ్యాణ్ తన పిటిషన్ లో కోర్టుకు వివరించారు.దీంతో.. 2021 ఐటీ నిబంధనల ప్రకారం, అభ్యంతరకర కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టు సంబంధిత సంస్థలను ఆదేశించింది. పవన్ కళ్యాణ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ, సంబంధిత సోషల్ మీడి యా సంస్థలు, ఈ–కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసు లు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ప్రమేయం లేకుండా ఆయన ఇమేజ్‌ను వాడుతున్న లింకులను తొలగించాలని కూడా కోర్టు సూచిం చినట్లు సమాచారం.ఒక ప్రముఖ వ్యక్తికి సంబంధించి వారి పేరు, గొంతు, సంతకం లేదా ముఖచిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఇతరులు వాణిజ్యపరంగా వాడుకోకుండా ఉండే హక్కు నే 'పర్సనాలిటీ రైట్స్' అంటారు. గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి అగ్ర నటులు కూడా ఇటువంటి హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించి సానుకూల ఉత్తర్వులు పొందారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ నారాయణన్



**తిరుమల, డిసెంబర్ 22:** ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ డా. వి. నారాయణన్ ఇవాళ తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది.ఈ నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం–3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్–2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.ఇది.. దాదాపు 223 చదరపు మీటర్ల భారీ ఫేజ్డ్ అరే ఆంటెన్నాతో కూడినది. ఈ ఉపగ్రహం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా 4జీ, 5జీ సిగ్నల్స్ అందించి, మొబైల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా రిమోట్ ప్రాంతాలు, సముద్రాలు, ఎడారుల్లో కూడా హై–స్పీడ్ ఇంటర్నెట్, వాయిస్ కాల్స్, వీడియో స్ట్రీమింగ్ సాధ్యమవుతుంది.ఇది న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ద్వారా జరిగే కమర్షియల్ మిషన్. ఇస్రో ఈ ఏడాది ఫుల్ బిజీగా ఉంది. చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్లతో పాటు కమర్షియల్ లాంచ్‌లు కూడా పెరుగుతున్నాయి. ఈ మిషన్ విజయవంతమై భారత్ స్పేస్ సెక్టార్‌లో మరింత బలోపేతం అవుతుందని అంచనా.

# మేం అలా చేస్తే మీరు రోడ్డు మీద తిరుగుతారా



**ప్రకాశం, డిసెంబర్ 22 :** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ.. వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ బాధ్యతారహితమైన ప్రతిపక్షంగా తయారైందని వ్యాఖ్యలు చేశారు. చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. మేక తలలు నరికి రక్తాభిషేకాలు చేయిస్తూ నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ కాపాడడం పోలీసులకు ఒక ఎత్తైతే... రౌడీ మూకలను కంట్రోల్ చేయటం సవాలుగా మారిందని అన్నారు.పీపీపీ విధానంలో భాగస్వామ్యమైన వారిని అరెస్టు చేస్తామని జగన్ మాట్లాడటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని... రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీకి బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. గతంలో గంజాయి హబ్‌గా ఉన్న ఏపీని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీం ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి వద్దని గత ప్రభుత్వంలో ఏ ఒక్క కార్యక్రమానికైనా జగన్ హాజరయ్యారా అని ప్రశ్నించారు. గంజాయి సాగుని జీరోకు తీసుకువచ్చామని తెలపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా పట్టుకుని కేసులు పెడుతున్నా మన్నారు. రౌడీమూకల ఆటలు కూడా కట్టడి చేస్తామని వెల్లడించారు.వైసీపీ నాయకులు ఎవరిపైనా తాము కక్షలు పెట్టుకోలేదని.. తాము కక్ష సాధిం పుకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్డుపై తిరుగుతారా అని నిలదీశారు. బాధ్యతాయుతంగా పని చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదనిహోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

# వైసీపీలో మరో సంక్షోభం వరుస రాజీనామాల కలకలం



**పల్నాడు జిల్లా, డిసెంబరు22 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఎన్నో రోజులుగా అంతర్గతంగా కొనసాగుతున్న వర్గ విభేదాలు ఇప్పుడు బహిరంగంగా బయట పడటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పదవుల్లో ఉన్న నేతలు ఒకరి తర్వాత ఒకరు రాజీనామాలు చేయడంతో వైసీపీలో తీవ్ర కలకలం నెలకొంది.ఈ పరిణామాలకు కేంద్రబిందువుగా సత్తెనపల్లి ఇన్‌చార్జి గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి వ్యవహారం మారినట్లు సమాచారం. మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత అంబటి రాంబాబు వర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టి, పార్టీని ఏకపక్షంగా నడుపుతున్నారని ఆరోపిస్తూ పలువురు నేతలు బహిరంగంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంతృప్తి చివరికి రాజీనామాల రూపంలో ఒక్కసారిగా బయటపడింది.సత్తెనపల్లి రాజకీయాల్లో అంబటి రాంబాబు వర్గానికి గణనీయమైన పట్టుందని ఆయన వర్గం చెబుతోంది. గతంలో వైసీపీని బలోపేతం చేసిన తమ వర్గాన్ని ప్రస్తుతం పూర్తిగా పక్కన పెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ నిర?యాల్లో తమను సంప్రదించడం లేదని, స్థానిక కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, కేవలం ఒక వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారని అసంతృప్త నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి నాయకత్వం ఏకపక్షంగా మారిందని, పార్టీ శ్రేణుల్లో సమన్వయం లేకుండా పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మండల, గ్రామస్థాయి నాయకులను పూర్తిగా విస్మరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ అంతర్గత విభేదాలకు పరాకాష్టగా వరుస రాజీనామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ సత్తెనపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్న రావిపాటి పురుషోత్తం తన పదవికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మండల అధ్యక్షుడే తప్పుకోవడం తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది.రాజీనామాలతో పెద్ద దెబ్బ.అలాగే, సత్తెనపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు నాగేశ్వరమ్మ కూడా తన పదవికి రాజీనామా చేశారు. జిల్లా స్థాయి ప్రజాప్రతినిధి రాజీనామా చేయడం పార్టీకి పెద్ద దెబ్బగా మారింది. కేవలం స్థానిక నేతలే కాకుండా, రాష్ట్రస్థాయి పదవుల్లో ఉన్నవారు కూడా రాజీనామాలు చేయడం పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారింది. వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జయపాల్ తన పదవికి రాజీనామా చేయడం సంచలనంగా మారింది.రాజుపాలెం మండలానికి చెందిన ఎంపీపీ తెలుకుట్ల రాజేశ్వరి రాజీనామా చేయడం కూడా రాజకీయంగా కీలకంగా మారింది. మండల పరిషత్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడంతో మండల స్థాయిలో పార్టీ బలం దెబ్బతినే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజుపాలెం మండలంలో గ్రామస్థాయి నాయకత్వం కూడా కుదేలవుతోంది. ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యుడు భద్రరెడ్డి రాజీనామా చేయగా, గణపవరం–1 ఎంపీటీసీ మంచు నందనం కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయం గ్రామస్థాయి ఫ్యాన్ పార్టీ కార్యకర్తల్లో తీవ్ర నిరాశను కలిగిస్తోంది.

# వైసీపీకి మరో షాక్ వివాదాస్పద ఫ్లెక్సీపై కేసు నమోదు



**ఏలూరు జిల్లా, డిసెంబర్ 22:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలో వైసీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదంగా మారింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీనిపై వెంటనే చర్యలు తీసుకున్న పోలీసులు వైసీపీకి చెందిన పలువురు నేతలపై కేసు నమోదు చేశారు. ద్వారకాతిరుమల మండలం రామసింగవరంలో మాజీ సీఎం వైఎస్ జగన్ బర్త్‌డే సందర్భంగా వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఫ్లెక్సీలో అభ్యంతరకర వ్యాఖ్యలు ఉండటంతో దాన్ని తీసివేయాలని స్థానికులు కోరారు. అయితే వైసీపీకి చెందిన నేతలు ఫ్లెక్సీని తీయకపోవడమే కాకుండా బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. స్థానికుల ఫిర్యాదుతో వైసీపీకి చెందిన ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్లెక్సీ వివాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.కాగా.. తమ అధినేత పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు బీభత్సం సృష్టించారు. వివాదాస్పద వ్యాఖ్యలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు, మూగజీవాలను బలి ఇచ్చి వాటి రక్తంతో జగన్ ఫ్లెక్సీలకు అభిషేకాలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2029లో రప్పా రప్పా అని.. మ్యాజిక్ ఫిగర్ దాటిన వెంటనే గంగమ్మ జాతరే అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రోడ్లపై అరపులు, కేకలతో భయానక వాతావరణం సృష్టించారు.

# సైబర్ క్రైం సీఐకే సైబరాసురుల టోకరా టీటీడీ దర్శనం పేరిట రూ.1.62 లక్షలు కాజేత



**తిరుమల:** సైబర్ మోసాలపై దర్యాప్తు చేస్తున్న పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కే సైబర్ నేరస్థులు టోకరా వేశారు. తిరుపతిలో దర్శనం, వసతి కోసం ఏర్పాట్లు చేయడానికని చెప్పి రూ.1.62 లక్షలు వసూలు చేశారు. రాచకొండ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాల ప్రకారం, ఇదే స్టేషన్‌లో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్‌కు నవంబర్ 16న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తాను రిటైర్డ్ అదనపు ఎస్పీ నరసింహా రెడ్డినని తనకు తాను పరిచయం చేసుకున్నాడు. తన కుమారుడు లోకేశ్ బ్యాంకు ఖాతా ఫ్రీజ్ అయ్యిందని, దాన్ని డీఫ్రీజ్ చేయాలని కోరాడు. లోకేశ్ స్టేషన్‌కు వచ్చి వివరాలు ఇస్తే పరిశీలిస్తానని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఈ సాయం చేస్తే మీరు ఎప్పు డైనా తిరుమలకు వచ్చి ఒక్క ఫోన్ చేస్తే చాలు దర్శనం, వసతి అన్ని ఏర్పాట్లు తాను చూసుకుంటానని నమ్మించాడు. ఇదే విష యాన్ని మాటల సందర్భంలో ఇన్‌స్పెక్టర్ మ్యూజిక్ టీచర్ అయిన తన భార్యకు చెప్పారు.డబ్బులు చెల్లించినా – టికెట్లు లేవు : ఆ తర్వాత కొన్ని రోజులకు తన భార్య అడిగిందని తిరుమలలో జరిగే నాదనీరాజనంలో పాల్గొనేందుకు సహాయం చేయాలని నరసింహారెడ్డి అని పరిచయం చేసుకున్న వ్యక్తికి సదరు ఇన్‌స్పె క్టర్ ఫోన్ చేశారు. మీకు ఏ రోజు వీలవుతుందని అడిగి మరీ డిసెంబరు 21వ తేదీని ఖరారు చేశాడు. దాంతో పాటు తిరుమ లలో దర్శనం, వసతి ఏర్పాట్లు కూడా చేయాలని అడగడంతో సరేనన్నాడు. ప్రొటోకాల్ దర్శనం, వసతికి ఏర్పాట్లు పూర్తయ్యా యని రూ.1.62 లక్షలు ఇవ్వాలని అడిగాడు. ఇన్‌స్పెక్టర్ వెంటనే ఆ డబ్బును చెల్లించారు. దానికి సంబం ధించిన టికెట్లు పంపించమంటే ఇదిగో అదిగో అంటూ వాయి దాలు వేస్తూ తప్పించుకోవడం ప్రారంభించాడు. అనుమానం వచ్చిన ఇన్‌స్పెక్టర్ తిరుమలలోని తన బ్యాచ్‌కు చెందిన పోలీస్ అధికారులను విచారించగా, తితిదేలో రిటైర్డ్ అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పేరుతో ఎవరూ లేరని తెలియడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తమ యాప్‌లను అప్‌డేట్ చేయాలంటూ : గూగుల్ క్రోమ్ బ్రౌజర్ లోపాలు, వాట్సప్ ఖాతా టేకోవర్ వంటి పద్ధతుల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజల్ని లక్ష్యంగా చేసుకొంటున్నట్లు అధికారులు తెలిపారు.

# విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు



ప్రతిష్ఠాత్మక దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కాను ంది. ఈ టోర్నీలో ఇప్పటికే టీమిండియా వెటర న్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడు తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు చేరా రు. ఈ టోర్నీకోసం పంజాబ్ 18 మందితో కూడిన జట్టును ప్రకటించింది. టీమిండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మలకు ఇందులో అవకాశం కల్పిం చారు. వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అన్మోల్ ప్రీత్ సింగ్, రమణ్ దీప్ సింగ్, సన్వీర్ సింగ్‌ను ఎంపిక చేశారు. అయితే కెప్టెన్ ఎవర నేది మాత్రం వెల్లడించలేదు.పంజాబ్ తమ ఏడు లీగ్ దశ మ్యాచ్‌లను జైపూర్‌లో ఆడను ంది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, గోవా, ముంబైతో తలపడ నుంది. ఈ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తా యి. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో గిల్, అభిషేక్, అర్ష్‌దీప్ ఎంపికైతే.. విజయ్ హజారే ట్రోఫీకి వారు ఎన్ని మ్యాచ్‌లకు అందు బాటులో ఉంటారో చూడాలి.విజయ్ హజారే ట్రోఫీకి పంజాబ్ జట్టు:శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), హర్నూర్ పన్ను, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారాన్, నమన్ ధీర్, సలీల్ అరోరా, సన్వీర్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్, గుర్నూర్ బ్రార్, హర్‌ప్రీత్ బ్రార్, రఘు శర్మ, క్రిష్ భగత్, గౌరవ్ చౌదరి, సుఖదీప్ బజ్వా.

# గిల్ కెరీర్‌కు బీసీసీఐ చెక్



టీమిండియా స్టార్ ఓపెనర్, కాబోయే మూడు ఫార్మాట్ల కెప్టెన్‌గా భావించిన శుభ్‌మన్ గిల్?కు బీసీసీఐ ఊహించని షాక్ ఇచ్చింది. 2026 టీ20 ప్రపంచకప్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో గిల్‌కు చోటు దక్కలేదు. వైస్ కెప్టెన్ హోదాలో ఉన్న ఆటగాడిని ఏకంగా జట్టు నుంచే తప్పించడం క్రికెట్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా, ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా సెలక్టర్లు ఎంపిక చేశారు.బీసీసీఐ, సెలక్టర్ల మధ్య జరిగిన అంతర్గత గందరగోళమే గిల్ ఉద్వాసనకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందే గిల్‌ను టీ20ల్లో కీలక ఆటగాడిగా, భవిష్యత్తు నాయకుడిగా మార్చాలని ఒక ప్రణాళిక రచించారు. విరాట్ కోహ్లీ గతంలో పోషించిన యాంకర్ పాత్రను (ఒకవైపు వికెట్ పడకుండా కాపాడుతూ ఇతరులకు అటాక్ చేసే అవకాశం ఇవ్వడం) గిల్‌కు అప్పగించాలని భావించారు. ఈ క్రమంలోనే గిల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఖాయమని భరోసా ఇచ్చారు. కానీ మారిన టీ20 ఫార్మాట్ వేగం ముందు గిల్ నెమ్మదైన ఆటతీరు టీమ్ మేనేజ్‌మెంట్‌ను అసంతృప్తికి గురిచేసింది.గిల్ తన చివరి 15 టీ20 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. ఒకవైపు పవర్ ప్లేలో భారీ స్కోరు సాధించాలనే ఒత్తిడి, మరోవైపు ఇన్నింగ్స్‌ను నిలబెట్టాలనే బాధ్యత.. ఈ రెండింటి మధ్య గిల్ నలిగిపోయాడు. స్ట్రైక్ రేట్ పడిపోవడంతో పాటు నిలకడగా పరుగులు రాకపోవడంతో సెలక్టర్లు కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదు. అదే సమయంలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో అదరగొట్టిన ఇషాన్ కిషన్, నిలకడగా రాణిస్తున్న సంజూ శాంసన్ వైపు మొగ్గు చూపారు.ఈ మొత్తం ఎంపిక ప్రక్రియలో కమ్యూనికేషన్ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. జట్టు ప్రకటన వచ్చే వరకు కూడా తనను తొలగిస్తున్నారనే విషయం గిల్‌కు తెలియదట. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గానీ, కోచ్ గౌతమ్ గంభీర్ గానీ అతడికి ఈ విషయం ముందే చెప్పకపోవడం చర్చనీయాంశమైంది. 25 ఏళ్ల వయసులోనే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఆశించిన ఆటగాడికి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచకప్ బెర్త్ మిస్ అవ్వడం అతడి కెరీర్‌కు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆసియా చేజారె ఫైనల్లో పాక్ చేతిలో భారత్ ఓటమి



దుబాయ్ : అండర్-19 ఆసియాకప్‌లో యువ భారత్‌కు చుక్కెదురైంది. ఆదివారం జరిగిన టోర్నీ ఫైనల్లో టీమ్ండియా 191 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చేతిలో చిత్తుగా ఓడింది. రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి టైటిల్‌ను ఒడిసిపట్టుకుందామనుకున్న యువ భారత్ ఆశలపై దాయాది పాక్ నీళ్లు గుమ్మరించింది. పాక్ నిర్దేశించిన 348 పరుగుల లక్ష్యఛేదనలో టీమ్‌ఇండియా 26.2 ఓవర్లలో 156 పరుగులకే కుప్పకూలింది. అలీ రెజా (4/42), హుజైఫా అఫ్సాన్ (2/12), అబ్దుల్ సుభాన్ (2/29) ధాటికి భారత యువ బ్యాటర్లు వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయారు. టోర్నీలో సూపర్‌ఫామ్ మీద ఉన్న వైభవ్ సూర్యవంశీ(26), ఆరోన్ జార్జ్(16), విహాన్ మల్హోత్ర(7), అభిజ్ఞాన్ కుందు(13) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు.పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ పాక్ బౌలర్లు చెలరేగడంతో మన బ్యాటర్లు చేష్టలుడిగిపోయారు. అంతకుముందు సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 172, 17ఫోర్లు, 9 సిక్సులు) భారీ సెంచరీతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 347/8 స్కోరు చేసింది. పసలేని భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ సమీర్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఆసియాకప్‌లో పాక్ తరఫున అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. సమీర్‌కు తోడు అహ్మద్ హుస్సేన్ (56) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. దీపేశ్ దేవేంద్రన్ (3/83), కిలాన్ పటేల్ (2/44) ఫర్వాలేదనించారు. సమీర్ మిన్హాస్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది.కాలి దుమ్ముతో సమానం ధాటిగా ఆడే క్రమంలో వైభవ్ వికెట్ పారేసుకొన్నాడు. అతడు అవుటై తిరిగి వెళ్తున్న సమయంలో పాక్ బౌలర్ అలీ రెజా సంబరాలు సూర్యవంశీకి ఆగ్రహం తెప్పించాయి. దీంతో వెనక్కితిరిగి నోటికి పనిచెప్పిన వైభవ్.. నువ్వు నా బూటుకు అంటిన దుమ్ముతో సమానం అన్నట్టుగా వేలు చూపిస్తూ సంజ్ఞ చేశాడు. అంతకుముందు భారతకెప్టెన్ ఆయుష్ అవుటై వెళ్తున్నప్పుడు కూడా అలీ రెజా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించాడు. దీంతో డగౌట్‌కు వెళ్తున్న ఆయుష్ ఆగ్రహంతో వెనక్కి వచ్చి ఏదో అన్నాడు.ట్రోఫీని బహూకరించిన నక్వీఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) చీఫ్, పాకిస్థాన్ మంత్రి అయిన మొహిసిన్ నక్వీ విజేతలకు పతకాలు, ట్రోఫీని ప్రదానం చేశారు. అయితే, భారత్‌కు చెందిన ప్రతినిధులు ఎవరూ ఈ కార్యక్రమంలో కనిపించలేదు. రన్నరప్ చెక్‌ను అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మిర్వాసి అష్రఫ్ చేతుల మీదుగా భారత కెప్టెన్ ఆయుష్ అందుకొన్నాడు. కాగా, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. నక్వీ నుంచి భారత సీనియర్ జట్టు ఆసియా కప్‌ను అందుకొనేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే.

# ఈఎంఐలు మరింత తగ్గనున్నాయ్ న్యూ ఇయర్ వేళ ఆర్బీఐ మరో శుభవార్త



దేశ ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. గతంలో 5.50 శాతంగా ఉన్న రెపో రేటును 5.25 శాతానికి పరిమితం చేసింది. మూడు రోజుల పాటు జరిగిన ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్బీఐ ప్రకటనతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తూ వస్తున్నాయి. దీని వల్ల ఫ్లోటింగ్ రేటు వడ్డీ ఆప్షన్ ఎంచుకుని లోన్లు తీసుకున్నవారిని ఈఎంఐ తగ్గనుంది. అలాగే కొత్తగా తీసుకు నేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందనున్నాయి. ఈ క్రమంలో త్వరలో ఆర్బీఐ మరోసారి శుభవార్త అందించనుందని తెలుసో ంది. అదేంట ంటే..?ఆర్బీఐ మరోసారి రెపో రేటును తగ్గిచంనుందని తెలుస్తోంది. ఫిబ్రవరిలో మరోసారి ఆర్బీఐ మానిటరీ పాలసీ సమావేశం జరగనుంది. ఈ మీటింగ్‌లో చర్చించి రెపో రెటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశముందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో తెలిపింది. ఇదే జరిగితే ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న రెపో రేటు 5 శాతానికి పడిపోనుంది. దీని వల్ల లోన్ల ఈఎంఐలు భారీగా తగ్గనున్నాయి. అంతేకాకుండా అతి తక్కువ వడ్డీకే కొత్తగా రుణాలు పొందే అవకాశముంది. ఫిబ్రవరి లేదా ఏప్రిల్‌లో ఆర్బీఐ మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించనుంది. కఠినమైన పరిస్థితుల క్రమంలో ఫిబ్రవరిలోనే సమావేశం జరిగే అవకాశముందని, రెపో రేటును తగ్గించే అవకాశం ఖచ్చితంగా ఉందని తన రిపోర్టులో వెల్లడించింది.రెపో రేటును 5 శాతానికి దిగువకు కూడా తగ్గించే అవకాశం లేకపోలేదని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో పొందుపర్చింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించి ధరల ఒత్తిళ్ల గురించి ఆర్బీఐ పలుమార్లు ప్రస్తావించిన క్రమంలో రెపో రేటును తగ్గించే అవకాశాలే ఉన్నాయని అంచనా వేసింది. ఈ ఏడాదిలో ఇప్పటికే నాలుగుసార్లు రెపో రెపో తగ్గించారు. వచ్చే ఏడాదిలో తగ్గిస్తే రుణాలు మరింత చవకకు లబిఅవకాశముంది. మరి ఆర్బీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# కొత్త ఏడాదిలో పసిడి ధరలు తగ్గుతాయా



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. దీపావళికి ముందు బంగారం ధర గణనీయంగా పెరిగింది. కానీ తరువాత అది క్రమంగా తగ్గింది. ఇప్పుడు మరోసారి బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగి ఆల్‌టైమ్ రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. 2025లో బంగారం ధర దాదాపు 73-75 శాతం పెరిగింది. 2025 జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.78,000గా ఉంది. ఇప్పుడు డిసెంబర్ నెలలో అదే 10 గ్రాములకు రూ.1,37,000కి చేరుకుంది. గత 46 సంవత్సరాలలో బంగారం ధర ఇంతగా పెరగడం ఇదే మొదటిసారి. అందుకే పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలా వద్దా అని ఆలోచిస్తున్నారు.బంగారం ధరలు 10 గ్రాములకు రూ.135,590 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. లో బంగారం ధరలు రూ.1,34,200 వద్ద ఉన్నాయి. అక్టోబర్ 2023 నుండి బంగారం ధరలు దాదాపు 139 శాతం పెరిగాయి. బంగారం, వెండి ఒక సంవత్సరంలో చాలా రాబడిని ఇచ్చాయి. అందుకే ఈ ధర రాబోయే సంవత్సరం అంటే 2026లో కూడా పెరుగుతుందా అనేది ప్రశ్న చాలా మందిలో ఉంది. నిపుణుల అంచనాల ప్రకారం.. బంగారం ధర వచ్చే ఏడాది కూడా ఇదే విధంగా పెరగవచ్చు.మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ రాహుల్ కలాంత్రి ప్రకారం.. ప్రస్తుతం ప్రపంచ స్థాయిలో పెద్ద సంఘటనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బంగారం, వెండి గత వారం ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. %ఖూ% సెంట్రల్ బ్యాంక్, ఫెడరల్ రిజర్వ్ రెపో రేటును తగ్గించడం వల్ల వెండి ధర గణనీయంగా పెరిగింది. ఈ సంవత్సరం వెండి ధర దాదాపు 100 శాతం పెరిగింది. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ, పెట్టుబడిదారులు ఒక వ్యూహాన్ని రూపొందించుకోవాలి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు, బంగారం ధరల తగ్గుదల మంచి పెట్టుబడి అవకాశంగా ఉంటుంది.

# 2026లో జిడిపి భారత వృద్ధి ఎలా ఉండబోతుంది అమెరికా సంస్థ సంచలన రిపోర్ట్!




ప్రపంచ ఆర్థిక మందగమనం మధ్య, భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ పెట్టుబడి బ్యాంకు గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. భారతదేశం 2025లో 7.6 శాతం, 2026లో 6.7 శాతం వృద్ధిని సాధించగలదు. ఈ రేట్లు భారతదేశాన్ని ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా చేస్తాయి. ఆ నివేదిక ప్రకారం.. ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు భారతదేశాన్ని చైనా, పాశ్చాత్య దేశాల నుండి వేరు చేస్తున్నాయని నివేదిక పేర్కొంది.ఈ నివేదిక చైనా ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. 2026లో %+ఞా% వృద్ధి 4.8 శాతంగా ఉంటుందని అంచనా. గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. చైనా తయారీ రంగం ఇప్పటికీ బలంగా అభివృద్ధి చెందుతోంది, తక్కువ ధరలకు అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేయగల దాని సామర్థ్యం చెక్కుచెదరకుండా ఉంది. బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త జాన్ హాట్జియస్ ప్రకారం, అధిక సుంకాలు ఉన్నప్పటికీ, చైనా ఎగుమతులపై ప్రభావాన్ని ఎక్కువగా భర్తీ చేసింది.అయితే చైనా దేశీయ ఆర్థిక వ్యవస్థలోని అనేక ప్రాంతాల్లో బలహీనత కొనసాగుతుందని కూడా నివేదిక పేర్కొంది. 2026ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు లో ఆస్తి రంగం %+ఞా% వృద్ధిని దాదాపు 1.5 శాతం పాయింట్లు ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. బలమైన తయారీ, బలహీనమైన దేశీయ డిమాండ్ చైనా కరెంట్ ఖాతా మిగులు విస్తరణకు దారితీస్తాయని భావిస్తున్నారు, ఇది రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

# విన్నర్ ప్రైజ్ మనీకి కోతపెట్టిన డీమాన్



బిగ్ బాస్ సీజన్ 9.. గ్రాండ్ ఫినాలే మొదలైంది. గత వారం రోజులుగా ఈ సీజన్ విన్నర్ ఎవరనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. కళ్యాణ్, తనూజ ఇద్దరిలో ఒకరు ఈ సీజన్ విన్నర్ కానున్నారు. టాప్ 5 స్థానంలో సంజన ఎలిమినేట్ కాగా.. ఎవరు ఊహించని విధంగా నాలుగో స్థానంలో బయటకు వచ్చేశాడు ఇమ్మాన్యుయేల్. సీజన్ మొదటి నుంచి ఎంటర్టైన్మెంట్ తో అలరిస్తూ.. టాస్కులలో అదరగొట్టేశాడు. అలాగే సోషల్ మీడియా లెక్కల ప్రకారం అత్యధిక ఓటింగ్ తో ఇమ్మాన్యుయేల్ మూడవ స్థానంలో ఉన్నాడు. కానీ బిగ్ బాస్ లెక్కలు వేరు కదా.. అందరికీ ఊహించని విధంగా నాలుగో స్థానంలో బయటకు వచ్చేశాడు.ఇదిలా ఉంటే.. టాప్ 3గా డీమాన్ పవన్, కళ్యాణ్ పడాల, తనూజ ఉన్నారు. వీరిలో ఒకు బయటకు వచ్చారు. మూడవ స్థానంలో డీమాన్ పవన్ బయటకు వచ్చేశాడు. టాప్ 3ని ఆకర్షించేందుకు రూ.15 లక్షల సూట్ కేస్ ప్రైజ్ తో హౌస్ లోకి అడుగుపెట్టారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా ప్రమోషన్లలో భాగంగా హీరోయిన్లు ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతితో కలిసి బిగ్ బాస్ స్టేజ్ పైకి వచ్చారు రవితేజ. వీరిద్దరు సూట్ కేస్ తీసుకుని లోపలికి వెళ్లారు. టాప్ 3లో ఉన్నవారిలో ఒకరికి ఈ సూట్ కేస్ ఆఫర్ చేశారు.ఈ ఆఫర్ తనూజ రిజెక్ట్ చేయగా.. డీమాన్ ఈ ఆఫర్ తీసుకున్నారు. దీంతో టాప్ 3లో డీమాన్ రూ.15 లక్షల సూట్ కేస్ తో బయటకు వచ్చారు. ఇక ఇప్పుడు టాప్ 2 కంటెస్టెంట్స్ తనూజ, కళ్యాణ్ మధ్య విన్నర్ ఎవరనే ఉత్కంఠ నెలకొంది.

# భాషతో నాకేం పని హద్దులు దాటితేనే అవకాశాలు



వెండితెరపై ఒక వెలుగు వెలుగుతున్న ఆ తార గురించి ఇప్పుడు ఇండస్ట్రీ మొత్తం చర్చించుకుంటోంది. కేవలం అందంతోనే కాకుండా తన నటనతో కోట్ల మంది మనసులను గెలుచుకుంది. ఒకప్పుడు సీరియల్స్ ద్వారా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది, ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు ఒక వెలుగు వెలుగుతోంది. ముఖ్యంగా తెలుగులో ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. క్లాస్ అయినా మాస్ అయినా తనదైన నటనతో మెప్పించడం ఈమె ప్రత్యేకత. ఇప్పుడు తాజాగా ఈ భామ తన సినీ ప్రయాణం గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.తనకు భాషలతో పనిలేదని, సరిహద్దులు దాటి నటించడమే ఇష్టమని చెబుతున్న ఈ నటి మరెవరో కాదు.. మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మృణాల్, వరుసగా పెద్ద ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. హాయ్ నాన్న లాంటి సినిమాలతో తనలోని వైవిధ్యాన్ని చాటుకుంది. ఇప్పుడు కేవలం తెలుగుకే పరిమితం కాకుండా అటు హిందీలో కూడా క్రేజీ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సాధారణంగా హీరోయిన్లు ఒక భాషలో సక్సెస్ రాగానే అక్కడే స్థిరపడిపోతుంటారు. కానీ మృణాల్ మాత్రం విభిన్నమైన మార్గాన్ని ఎంచుకుంది. తనకు కథ నచ్చితే అది ఏ భాష అయినా సరే నటించడానికి సిద్ధమని కుండబద్దలు కొట్టి చెబుతోంది.తాజాగా మృణాల్ మాట్లాడుతూ.. "నేను ఒక భాషకు మాత్రమే పరిమితం కావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక నటిగా అన్ని రకాల సంస్కృతులను, భాషలను అనుభవించాలని నా కోరిక. చెరగని ముద్ర వేసిన మృణాల్, వరుసగా పెద్ద ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. హాయ్ నాన్న లాంటి సినిమాలతో తనలోని వైవిధ్యాన్ని చాటుకుంది. ఇప్పుడు కేవలం తెలుగుకే పరిమితం కాకుండా అటు హిందీలో కూడా క్రేజీ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సాధారణంగా హీరోయిన్లు ఒక భాషలో సక్సెస్ రాగానే తెలుగు సినిమాల్లో నటించడం వల్ల నాకు ఎంతో గౌరవం దక్కింది. ఇక్కడి ప్రేక్షకులు నన్ను తమ ఇంటి ఆడబిడ్డలా ఆదరిస్తున్నారు. అదే సమయంలో హిందీలో కూడా మంచి సినిమాలు వస్తున్నాయి. భాష అనేది కేవలం భావవ్యక్తీకరణకు ఒక సాధనం మాత్రమే అని నేను నమ్ముతాను. మంచి కథ ఉంటే ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి నటిస్తాను" అని మనసులో మాట బయటపెట్టింది.మృణాల్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు టాలీవుడ్ లో చర్చనీయాంశమైంది. పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి ఆలోచనలు ఉన్న హీరోయిన్లకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. ప్రస్తుతం ఈమె అగ్ర హీరోల సరసన నటించేందుకు సైన్ చేస్తోంది. అటు బాలీవుడ్ లో కూడా తన క్రేజ్ ఏమాత్రం తగ్గకుండా చూసుకుంటోంది. గ్లామర్ పాత్రల కంటే పెర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్రలకే ఈమె మొగ్గు చూపుతోంది. ఈ స్పీడ్ చూస్తుంటే భవిష్యత్తులో ఈ చిన్నది ఇండియన్ సినిమాలోనే టాప్ హీరోయిన్ గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా భాషా సరిహద్దులను చెరిపేస్తూ మృణాల్ సాగిస్తున్న ఈ ప్రయాణం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.



# ఎక్కువగా కనిపించాలని ఆ డైరెక్టర్ ప్యాడింగ్ చేసుకోమన్నాడు

భారతీయ సినిమా ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ రాధిక ఆప్టే. విభిన్న కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటూ తనదైన నటనతో కట్టిపడేసింది. తెలుగు, హిందీ, తమిళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇప్పుడు మాతృత్వాన్ని ఆస్వాదిస్తుంది. కొన్నాళ్ల క్రితం పండంటి బిడ్డకు జన్మనిచ్చిన రాధిక.. సినిమాలకు దూరంగా ఉంటుంది. ఇటీవలే ఆమె కథానాయికగా నటించిన సాలి మొహబ్బత్ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధిక.. తన కెరీర్ మొదట్లో ఎదురైన పరిస్థితుల గురించి చెప్పుకొచ్చింది.సౌత్ ఇండస్ట్రీలో ఓ సినిమా చేస్తున్న సమయంలో డైరెక్టర్ ప్యాడింగ్ చేసుకోమని చెప్పారని తెలిపింది. ఎక్కువగా కనిపించేలా చేయాలని .. అందుకే ప్యాడింగ్ చేసుకోమన్నారని.. అప్పుడు తనకు చాలా ఇబ్బందిగా అనిపించిందని తెలిపింది. "సౌత్ ఇండియాలోని ప్రతి ఇండస్ట్రీ నుంచి అద్భుతమైన సినిమాలు వస్తున్నాయి. నేను దక్షిణాదిలో కొన్ని సినిమాలు చేశాను. ఆ మూవీ షూటింగ్ సమయంలో కఠినమైన పరిస్థితులు ఎదుర్కొన్నాను. ఆ మూవీ షూటింగ్ సెట్ లో నేను ఒక్క అమ్మాయినే ఉన్నాను. బ్రెస్ట్ పెద్దగా కనిపించేందుకు ప్యాడింగ్ చేయాలని అన్నారు. తప్పక ఒప్పుకున్నాను. అయినా ఇంకా ప్యాడింగ్ చేయాలని అన్నారు. వెంటనే నేను కుదరదు అని చెప్పాను. అప్పుడు నాకు మేనేజర్ లేదు. ఒక్కదాన్నే అమ్మాయిని" అంటూ చెప్పుకొచ్చింది.రాధిక ఆప్టే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఆమె పలు చిత్రాల్లో నటించింది. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేసింది. అలాగే తన శరీరం, బరువు హెచ్చుతగ్గులు, ఇండస్ట్రీలో ఒత్తిళ్ల గురించి అనేక విషయాలు బయటపెట్టింది.

# సమంత-శోభితతో నాగ చైతన్య క్యూట్ పిక్



అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళ ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సెలబ్రిటీ కపుల్ తమ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీని ఘనంగా కాకుండా సింపుల్‌గా జరుపుకున్నారు. పెళ్లైనప్పటి నుంచి వీరి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా నాగ చైతన్య, తన భార్య శోభితతో పాటు ఆమె సోదరిలతో కలిసి దిగిన ఓ ఫ్యామిలీ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. ఈ పిక్ అక్కినేని అభిమానులతో పాటు సాధారణ నెటిజన్లలో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే ఈ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా మారడానికి ఓ ఆసక్తికర కారణం ఉండటమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.సెలబ్రిటీల ఫ్యామిలీ ఫోటోలు వైరల్ కావడం కామనే. కానీ ఈ ఫోటోలో శోభిత సోదరి కనిపిస్తుండగా, ఆమె పేరు 'సమంత' కావడమే నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షించింది. నాగ చైతన్య మరదలి పేరు సమంత ధూళిపాళ్ల కాగా, వృత్తిరీత్యా ఆమె డాక్టర్ అని తెలుస్తోంది. చై %-% శోభిత పెళ్లి వేడుకల్లోనూ ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయితే కాకతాళీయంగా చైతన్య మాజీ భార్య పేరు, రెండో భార్య సోదరి పేరు ఒకటే కావడంతో సోషల్ మీడియాలో దీనిపై విస్తృత చర్చ మొదలైంది. ఇక 'ఏమాయ చేసావే' సినిమాతో తొలిసారి కలిసి నటించిన నాగ చైతన్య %-% సమంత రూత్ ప్రభు ప్రేమలో పడి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కానీ వ్యక్తిగత కారణాలతో నాలుగేళ్లు తిరక్కుండానే పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు.అనంతరం రెండేళ్ల గ్యాప్ తర్వాత చైతన్య, నటి శోభిత ధూళిపాళతో ప్రేమలో పడి వివాహం చేసుకున్నారు. 2024 డిసెంబర్ 4న  పెళ్లి ఘనంగా జరిగింది. మరోవైపు సమంత రూత్ ప్రభు కూడా తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. గత కొంతకాలంగా డేటింగ్ చేస్తున్న 'ఫ్యామిలీ మ్యాన్' దర్శకుడు రాజ్ నిడిమోరును ఆమె వివాహం చేసుకుంది. 2025 డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో వీరి పెళ్లి జరిగింది. నాగ చైతన్య %-% శోభిత ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీకి సరిగ్గా మూడు రోజుల ముందు సమంత %-% రాజ్ వివాహం జరగడం కూడా అప్పట్లో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు నాగ చైతన్య, శోభిత, ఆమె సోదరి సమంతతో కలిసి దిగిన ఫోటో వైరల్ కావడంతో మరోసారి వీరి వ్యక్తిగత జీవితం వార్తల్లో నిలిచింది. చైతూ మాజీ భార్య పేరు, మరదలి పేరు ఒకటే కావడంతో నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. "సమంత అనే పేరుతో చైతన్య జీవితానికి స్ట్రాంగ్ కనెక్షన్ ఉంది" అంటూ కొందరు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు.

# బిగ్ బాస్ తెలుగు 9 విన్నర్‌గా కామన్ మ్యాన్ కళ్యాణ్ పడాల




బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్‌కు ఘనంగా ముగింపు పలికారు. ముందునుంచి వినిపిస్తున్న అంచనాలు, సోషల్ మీడియాలో సాగిన ప్రచారం, ఓటింగ్ ట్రెండ్స్ అన్నీ నిజమయ్యాయి. కామన్ మ్యాన్‌గా ఎంట్రీ ఇచ్చిన కళ్యాణ్ పడాల ఈ సీజన్ విన్నర్‌గా నిలిచారు. ఈ విషయాన్ని ఆదివారం సాయంత్రం జరిగిన గ్రాండ్ ఫినాలేలో హోస్ట్ నాగార్జున అధికారికంగా ప్రకటించారు. చివరి దశకు తనూజ, కళ్యాణ్ మాత్రమే మిగలగా, ఇద్దరికీ నాగార్జున రూ.20 లక్షల ఆఫర్ ఇచ్చారు. అయితే టైటిల్ కోసమే ఆడుతున్నామని ఇద్దరూ ఆ ఆఫర్‌ను తిరస్కరించారు. అనంతరం స్టేజ్‌పైకి తీసుకొచ్చిన నాగార్జున విన్నర్‌ను ప్రకటించగా, కళ్యాణ్ పేరు వినిపించడంతో స్టూడియో మొత్తం హర్షధ్వానాలతో మార్మోగింది.దీంతో తనూజ రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఇంతవరకు అండగా నిలిచిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు ఆడియెన్స్ సపోర్ట్ వల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. అయితే విన్నర్‌గా కళ్యాణ్ పేరు ప్రకటించిన వెంటనే ఆమె ముఖంలో నిరాశ స్పష్టంగా కనిపించింది. ట్రోఫీ గెలిచిన వెంటనే కళ్యాణ్ పడాల భావోద్వేగానికి లోనయ్యారు. స్టేజ్‌పై నేలను తాకి ముద్దు అని చెప్పానని, ఇప్పుడు కప్ కొట్టి చూపించానని అన్నారు. తల్లిదండ్రులు పెంపకం, విలువలే తనను ఇంత దూరం తీసుకొచ్చాయని భావోద్వేగంగా వెల్లడించారు. "వాళ్లు లేనిదే నేను లేను" అంటూ కళ్లలో నీళ్లు పెట్టుకున్నారు.ఇంకా మాట్లాడుతూ ఈ విజయంలో తనకు అండగా "నువ్వు చేయగలవు అని నన్నుప్రోత్సహించింది తనూజే. ఈ సక్సెస్‌లో ఆమెకు కూడా ,, తెలియని వాళ్లు ఎంతోమంది తమ కుమారుడికి మద్దతుగా నిలిచారని, అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణ్ విన్నర్‌గా నిలవడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. విన్నర్‌గా కళ్యాణ్‌కు ప్రైజ్ మనీ, కారు గిఫ్ట్‌తో పాటు మరో బంపర్ ఆఫర్ కూడా లభించింది. రోఫ్ కంపెనీ తరఫున అదనంగా రూ.5 లక్షల ప్రైజ్ మనీ అందజేయడం విశేషంగా నిలిచింది. మొత్తంగా బిగ్ బాస్ తెలుగు 9 సీజన్ కామన్ మ్యాన్ విజయం తో చరిత్రలో మరో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.

# ఉత్కంఠ గొలిపే ఉల్కాపాతం

శంబాల' ట్రైలర్ ఇప్పుడే చూశాను. అద్భుతంగా ఉంది. ఇలాంటి సినిమాలనే ఇప్పుడంతా ఇష్టపడుతున్నారు. ట్రైలర్ ప్రామిసింగ్‌గా ఉంది. నేపథ్యంలో వచ్చే ఇంగ్లిష్ సాంగ్ అదిరిపోయింది. ఈ సినిమాతో ఆదికి మంచి విజయం దక్కాలి.' అని అగ్ర హీరో నాని అన్నారు. ఆది సాయికుమార్ హీరోగా రూపొందిన సైంటిఫిక్, మైథలాజికల్ థ్రిల్లర్ 'శంబాల'. యుగంధర్ ముని దర్శకుడు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్‌రెడ్డి నిర్మాతలు. ఈ నెల 25న సినిమా విడుదల కానున్నది. ప్రమోషన్లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. అగ్ర హీరో నాని ట్రైలర్‌ని ఆవిష్కరించి పై విధంగా స్పందించారు. ఇక ట్రైలర్ చూస్తే.. ఆకాశంలో ఉల్క పడటంతో ట్రైలర్ మొదలైంది.'పంచభూతాల్ని శాసిస్తుందంటే ఇది సాధారణమైన శక్తికాదు' అనే డైలాగ్‌తో ఆ ఉల్క శక్తిని చూపించారు. ఊళ్లో అంతా వింతగా ప్రవర్తించడం, ఉల్కను కట్టడి చేసేందుకు పూజాలు చేయడం, ఈ మిస్టరీని ఛేదించేందుకు నాస్తికుడైన హీరో రంగంలోకి దిగడం.. 'కాశీ కాకమ్మ మజిలీకథలు ఊరి జనాలకు చెప్పండి.. నాక్కాదు' అని హీరో అనడం.. ఇలా ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ప్రవీణ్ కె.బంగారి, సంగీతం: శ్రీచరణ్ పాకాల, నిర్మాణం: షైనింగ్ పిక్చర్స్.



Editor, printer, published Owned by  CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794